TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :12 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.06.08.2025 పేజీలు : 4, వెల:రూ.1.00

## న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా ?




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: "ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్ఎస్‌కు చులకనభావం. చట్టసభలు, న్యాయ స్థానాలంటే గౌరవం లేదు. న్యాయ వ్యవస్థపై నమ్మకమూ లేదు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో నియమించిన జ్యుడీషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయింది. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్డీఎస్ఏ మీద నమ్మకం లేదు. మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసీ ఘోష్ నివేదికనూ అవమానిస్తున్నారా..?" అంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం ఎన్ని అవకతవకలకు పాల్పడింది. ఎన్ని అక్రమాలకు పాల్పడిందో జ్యుడీషియల్ కమిషన్ విచారణలో బయటపడింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు బండారం బట్టబయలైంది. అందుకే తేలు కుట్టిన దొంగలా.. హరీశ్‌రావు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిందని గుర్తు చేశారు.

అది రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాసిన రిపోర్టు కాదనే విషయాన్ని హరీశ్‌రావు మరిచిపోయి నట్టున్నారని అభిప్రాయపడ్డారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు బదులు కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటి నుంచి డిజైన్లు, నిర్మాణంలో లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వరకు జరిగిన అవకతవకలన్నింటిపై కమిషన్ సమగ్రంగా విచారణ జరిపిందన్నారు. ఎవరెవరు తప్పులు చేశారో, అందుకు బాధ్యులెవరనే వివరాలను కూడా ఈ నివేదికలో వెల్లడించిందని చెప్పారు. మేమేం తప్పు చేయలేదనీ, మీ పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారని ప్రశ్నించారు. అప్పటి సీఎం కేసీఆర్, ఆనాడు మంత్రిగా ఉన్న హరీశ్‌రావును కూడా పీసీ ఘోష్ కమిషన్ విచారించిందని వివరించారు. వారిద్దరు స్వయంగా జ్యుడీషియల్ కమిషన్ ఎదుట హాజరయ్యారని తెలిపారు. ఇప్పుడు పార్టీ ఆఫీసులో పెడబొబ్బలు పెడుతున్న హరీశ్‌రావు, ఆరోజు కమిషన్ ముందు ఎందుకు ఈ వివరాలు చెప్పుకోలేదని అడిగారు. హరీశ్ అబద్ధపు సాక్ష్యాలు, బుకాయింపులన్నీ.. న్యాయవ్యవస్థ ముందు అబద్ధాలుగా తేలిపోయా యని అన్నారు. ఆయన చేసిన తప్పులన్నీ బయటపడ్డాయని చెప్పారు. ఇప్పుడు ఈ నివేదికపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే భయం వాళ్లను వెంటాడుతున్నదన్నారు. అందుకే..

పార్టీ ఆఫీసుకు వచ్చి ఏకంగా జ్యుడీషియల్ కమిషన్‌ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయబద్ధ కమిషన్‌కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లిందని చెప్పారు. ఇంకా ఎన్నిరోజులు ఇలా తెలంగాణ ప్రజల కండ్లుగప్పి, మభ్యపెడతారని వివరించారు. విచారణ కమిషన్ తేల్చిన విషయాలపైనా, ఇచ్చిన నివేదికపైన అసెంబ్లీలో చర్చిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై మా ప్రభుత్వానికి గౌరవముందని తెలిపారు. అందుకే అసెంబ్లీలో ఈ నివేదికను చర్చించేందుకు సిద్ధంగా ఉందనీ, కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు, అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఫామ్‌హౌజ్‌లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్‌లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలని అన్నారు. అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకొని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలనీ, మీరు వేలకోట్ల అవినీతి చేస్తే ఒప్పు, మేం విచారణ చేసి నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా ? అని ప్రశ్నించారు. కమీషన్ల కక్కుర్తితో ప్రజలను, రైతులను పదేండ్లపాటు మోసం చేశారనీ, ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతు లు ఇస్తే దాచిపెట్టారని అన్నారు. నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజీల నిర్మాణం వద్దని చెబితే తొక్కిపెట్టి, బ్యారేజీలు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారా అని ప్రశ్నించారు. కుంగిపోయే ప్రాజెక్ట్ కట్టినందుకు సిగ్గుపడాల్సింది పోయి, హరీశ్‌రావు కొత్త నాటకమాడుతున్నారన్నా రు. అది తమ గొప్పతనం అని జనం చెవిలో పువ్వులు పెట్టే ప్రయత్నం చేశారని వివరించారు. నారాయణ పేట–కొడంగల్ ప్రాజెక్ట్‌కు ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో ఇచ్చారన్నారు. మా ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లు కూడా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్ట్‌కు ఇవ్వలేదనీ, ఇక్కడే కాదు ఎక్కడైనా పను లు జరగకుండా ఒక్క రూపాయి బిల్లు ఇవ్వకూడదని మా ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేశారన్నారు.

## ‘డ్యాం’కు ప్రమాదం.. ఇండ్లు ఖాళీ చేయండి..



కరీంనగర్ : అమృత్ తెలంగాణ: లోయర్ మానేరు డ్యాం (ఎల్ఎమ్‌డి) చుట్టూ ఒకటే ఆందోళన. సుమారు 40 ఏండ్ల కిందట డ్యాంలో గ్రామాలు కోల్పోయి 120 కుటుంబాలు నిర్వాసితులయ్యాయి.. వారికి 20 ఏండ్ల కిందట 60 గజాల చొప్పున ప్రభుత్వం స్థలం కేటాయించగా.. అక్కడే నివాసముంటున్నారు.. ఇప్పుడు వారికి ఇరిగేషన్ శాఖ నుంచి నోటీసులు అందాయి. డ్యాం భద్రతా చట్టం 2021 ప్రకారం.. డ్యాం కట్ట నుంచి 200 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలూ ఉండకూడదని, వాటిని తొలగించకపోతే జైలు శిక్ష విధిస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో పట్టాభూముల్లో ఇండ్లు కట్టుకున్నవారూ భయాందోళనకు గురవుతున్నారు. అదే సమయంలో డ్యాం సమీపంలోనే ఉన్న డైట్ కాలేజీలో ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచింది. దీని సమీపంలోనే ఐటీ టవర్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలూ ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది.


కరీంనగర్ పట్టణ సమీపంలో మానేరు నదిపై 24 టీఎంసీల సామర్థ్యంతో 1978లో లోయర్‌మానేరు డ్యాంకు శంకుస్థాపన జరిగింది. నిర్మాణం పూర్తి చేసుకుని 1985లో తాగు, సాగునీటి అవసరాల కోసం వినియోగంలోకి వచ్చింది. ఈ డ్యాం అల్గునూర్ నుంచి సూర్యాపేట వరకు అంటే 7 జిల్లాలు 33 మండలాలకు సంబంధించిన 9లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. ఎల్ఎమ్‌డీ ఆనకట్టకు, ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మధ్యన డ్యాం నిర్మాణ సమయంలో పలు నిర్మాణాలు వెలిశాయి. సదరు డ్యాంలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన వారికి కట్టను ఆనుకునే అప్పటి ప్రభుత్వం స్థలాలు కేటాయించింది. నిర్వాసితులంతా ఇండ్లు కూడా నిర్మించుకున్నారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం 21 డిసెంబర్ 2021 తేదీన జాతీయ డ్యాం భద్రత యాక్ట్ – 2021 అమలులోకి తెచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం, ఇండియన్ స్టాండర్డ్ కోడ్ ప్రకారం.. డ్రయినేజీ వ్యవస్థ, రిలీఫ్ వెల్స్ పరిస్థితి, పనితీరుతోపాటు కట్ట నుంచి 200 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలుగానీ, కట్టడాలుగానీ జరపకూడదు. డ్యాం భద్రతా దృష్ట్యా ఆ కట్టడాలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులు వారం కింద ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు. లేనిపక్షంలో డ్యాం భద్రత యాక్ట్ ప్రకారం ఏడాది వరకు జైలు శిక్ష లేదా జరినామా లేదా రెండూ విధిస్తామని హెచ్చరించారు. గతంలో వచ్చినా అప్పటి ప్రభుత్వం నోటీసులు జారీ చేయలేదని తెలిసింది. దీని గురించి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజరు ప్రస్తావించలేదని తెలిసింది. తాజాగా నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

నివాసితుల గొంతుకలో ఆవేదన

ఈ ఏకపక్ష నిర్ణయాన్ని నోటీసులు అందుకున్న కుటుంబాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ’35 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నాం. స్థలాలు, నగలన్నీ అమ్ముకుని ఇక్కడ ఇండ్లు కట్టుకున్నాం. ఇప్పుడు రోడ్డున పడేస్తారా?’ అంటూ రాజేశ్వరి అనే ఒక నివాసితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బి.అంజయ్య అనే మరో నివాసి మాట్లాడుతూ.. 1990లోనే పట్టా స్థలాన్ని కొనుగోలు చేశామని, లింక్ డాక్యుమెంట్లతో పాటు నల్లా, విద్యుత్ కనెక్షన్లు కూడా ఉన్నాయని తెలిపారు.

’30 ఏండ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నాం. అప్పుడు అనుమతులు తీసుకుని ఇండ్లను నిర్మించుకున్నాం. కష్టపడి కొనుగోలు చేసుకున్న ఈ స్థలాలకు 200 మీటర్ల వరకు ఉండకూడదని ఆనాడే ఎందుకు చెప్పలేదు? ఇప్పుడు బతికేది ఎలా?’ అంటూ అంజలి అనే నివాసి ప్రశ్నించారు. "ప్రత్యామ్నాయం చూపకుండా నోటీసులిస్తే ఎక్కడికి వెళ్లాలి?" అని గర్షకుర్తి రాజశేఖర్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న కుటుంబాలన్నీ ఇరిగేషన్ శాఖ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ‘డ్యాం చివరన ఉన్న మా ఇండ్లకు ఏనాడూ వరద రాలేదు. కనీసం నీటి నిల్వ సైతం లేదని, సీసీ రోడ్డు, డ్రెయినేజీ వ్యవస్థతో సురక్షితంగా ఉన్న మా ఇండ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు’ అని హెచ్చరిస్తున్నారు.

## కాళేశ్వరం నిర్మాణం సమిష్టి నిర్ణయమే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాలనేది నాటి క్యాబినెట్ తీసుకున్న సమిష్టి నిర్ణయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన "కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు.. కమిషన్ వక్రీకరణలు, వాస్తవాలు" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నాటి క్యాబినెట్‌లో ఉన్న వారిలో ఇద్దరు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మంత్రులుగా ఉన్నారని చెప్పారు. క్యాబినెట్ నోట్ 20 నుంచి 30 పేజీలు ఉంటుందని దాన్ని కాంగ్రెస్ సర్కార్ బయటపెట్టడం లేదన్నారు. గవర్నర్, ఆర్థిక మంత్రి ప్రసంగాల్లోనూ కాళేశ్వరం అంశం ఉందనీ, వాటిని క్యాబినెట్ ఆమోదించిందనీ గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలోనూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. ప్రాణహితకు జాతీయ హౌదా ఇవ్వాలని కేసీఆర్ ప్రధానికి లేఖ రాశారని చెప్పారు.

కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అనుమతి ఉందా?

కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అనుమతి ఉందా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండానే రేవంత్‌రెడ్డి పను లు ప్రారంభించారనీ, బిల్లులు చెల్లించారని తెలిపారు. ఒక్క అనుమతి ఉన్నా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చూపించాలని సవాల్ విసిరారు. అనుమతి లేకుండా బిల్లులు ఎలా చెల్లించారో చెప్పాలని నిలదీశారు. పోలవరం మూడుసార్లు కూలినా దాన్ని నిర్మించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎన్‌డీఎస్ఏ సీడబ్ల్యూసీలో అంతర్భాగమనీ, దానికి దేశమంతా ఒకే నీతి ఉంటుందా? లేక రాష్ట్రానికో నీతి ఉంటుందా?అని అడిగారు. కాళేశ్వరం విషయంలో ఎన్నికలకు ముందు మూడు రోజుల్లోనే నివేదిక ఇచ్చి, మూడు సార్లు కూలిన పోలవరంపై ఎన్‌డీఎస్ఏ ఎందుకు వెల్లడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. పోలవరం కూలితే ఎగ్జిక్యూటివ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానిది బాధ్యతనా?అని హరీశ్‌రావు అడిగారు. ఎన్‌డీఎస్ఏ చైర్మెన్ చంద్రశేఖర్ అయ్యర్ నిర్మించిన పోలవరం కూలిందని చెప్పారు. ఆయనే కాళేశ్వరంపై నివేదిక ఇచ్చారని అన్నారు. చంద్రశేఖర్ అయ్యర్‌పై చర్యలెందుకు లేవు? ఎస్ఎల్‌బీసీ కూలి మరణించిన వారి మృతదేహాలు బయటకు తీయలేదనీ, ఈ ఘటనలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై చర్యలెందుకు తీసుకోలేదు? అని హరీశ్‌రావు ప్రశ్నలు వేశారు.

అధికారంలోకి రాగానే రెండు పిల్లర్లకు మరమ్మతులు

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయిస్తామని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరంతో రెండు పంటలు పండినట్టు చెప్పారు. కాళేశ్వరం పూర్తి స్థాయిలో బాగుందని అన్నారు. సుందిళ్ల, అన్నారం సేఫ్ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలోనే చెప్పినట్టు హరీశ్‌రావు వెల్లడించారు. రెండు పిల్లర్లు కుంగితే కాళేశ్వరం కూలిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తామే రిపేర్ చేసి కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని అని నిరూపిస్తామన్నారు.

## ఈవీఎంలు వద్దు: ఈసీని కోరిన కేటీఆర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఎన్నికల నిర్వహణలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) వాడకంపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటి స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్ల విధానాన్ని ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మంగళవారం ఢిల్లీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులతో సమావేశమై పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించింది. ఈవీఎంల విశ్వసనీయతపై గత కొన్నేళ్లుగా అనేక సందేహాలు తలెత్తుతున్నాయని, చాలా రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ తమ వినతిపత్రంలో పేర్కొంది. అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్ వంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలు కూడా జాతీయ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్లనే వాడుతున్నాయని గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో, ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి బ్యాలెట్ పేపర్ల విధానాన్ని అమలు చేయాలని కోరింది.

## ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవించిన జయశంకర్

### ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలుగా జీవితాన్ని గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ సారను తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి (ఆగష్టు-6) సందర్భంగా మంగళవారం ఆయన కృషిని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని, సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు.

జయశంకర్ సార్ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను ఎన్నడూ వదలిపెట్టలేదని పేర్కొన్నారు. తెలంగాణే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారనీ, కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని తెలిపారు. తన జీవితం తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహ ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ

ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్‌కే దక్కుతుందని తెలిపారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామనీ, ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

## గద్దర్ సేవలు మరువలేనివి : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని(ఆగస్టు 6) పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారనీ, పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని చెప్పారు. ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14న గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించనున్నట్టు తెలిపారు.. ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## TUWJ (IJU) గౌరవ అధ్యక్షులు మసుల ప్రవీణ్ కూతురిని ఆశీర్వదించిన సుజిత్ రావు.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 05 మెట్ పల్లి పట్టణం లో మన తెలంగాణ విలేకరి,TUWJ (IJU) గౌరవ అధ్యక్షులు మసుల ప్రవీణ్ కూతురి హల్దీ ఫంక్షన్లో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,ఎండి జాఫర్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో యూరియా కొరత అని అసత్య ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కోర్డినేటర్ వాకిటి సత్యం




మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 05 జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగెట్ సుజిత్ రావు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కోర్డినేటర్ వాకిటి సత్యం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులకు అవగాహన లేక యూరియా కోరుత ఉందంటూ అబద్ధం ప్రచారం చేస్తున్నారని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వాన్ని 1,70,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే 1,21,000 మెట్రిక్ టన్నులు మాత్రమే పంపించారని 49 వేల మెట్రిక్ టన్నులు తక్కువ పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువ పంపారని దానిని పంపాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిరోజు అడిగినప్పటికీ కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదని దీనిపై అవగాహన లేక కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేస్తున్నారని, మీకు రైతులపై చిత్తశుద్ధి ఉంటే రండి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొద్దాం అంతేగానీ అసత్యప్రచారం వద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు రుణమాఫీ గాని రైతు భరోసా గాని పూర్తి స్థాయిలో ఇచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని, పంట నష్టం కూడా ఇస్తున్నామని,మీలాగా రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదని చెప్పారు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో కూడా మాట మీద ఉంటాం అని ప్రైవేట్ వ్యక్తులతో అయిన నడిపించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం అని ఒక రోజు అటు ఇటు అయిన అన్న మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు, యూరియా పై ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని రైతులు ఆందోళన చెందవద్దని త్వరలోనే యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందే విధంగా చూస్తామని తెలపడం జరిగింది,సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తండ్రి జ్ఞాపకార్థం నోటు బుక్కుల పంపిణీ....

### అక్షరాలు నేర్పిన పాఠశాలకు ఎంత ఇచ్చిన రుణం తీరదు.....



## విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేస్తున్న స్టాఫ్ నర్స్ దాడుల ప్రియాంక,

నిర్మల్ జిల్లా బైంసా మండలం తిమ్మాపూర్ ఆగస్టు 5 అమృత్ తెలంగాణ తిమ్మాపూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు సుమారు 10000 రూపాయల నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఉపాధ్యాయుడైన, తన తండ్రి భోజన్న జ్ఞాపకార్థం దాడుల ప్రియాంక, స్టాఫ్ నర్స్, గా విధులు నిర్వహిస్తూనరు తాను పుట్టిన ఊరుకు చేతనైన సాయం చేయాలన్న ఉద్దేశంతో పిల్లలకు తనవంతుగా తండ్రి జ్ఞాపకార్థంగా, నోటు పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజన్న, మానస , సుమలత, గీత ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు గోపి, శ్రీధర్, మహేందర్ నిఖిల్ భూషణ్ పాల్గొనడం జరిగింది

## ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

- సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్
- ఉమేష్ ఆధ్వర్యంలో విడిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు
- హాజరైన గ్రామ యువకులు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బోథ్ : ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పుట్టిన ఊరు సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేయాలని సామాజిక కార్యకర్త, సొసైటి డైరెక్టర్ చట్ల ఉమేష్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో బోత్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అల్లకొండ పోతన్న జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ముఖ్యంగా యువత గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (PMMSY)పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనకాపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, మత్స్యకార సంఘాలకు చెరువుల అభివృద్ధికి రుణాలు, మహిళల SHGలకు మత్స్య వ్యవసాయానికి ఆర్థిక సాయం. వెసెల్స్, వలలు, ట్రాలర్ల కోసం బ్యాంకు రుణాలు తదితర అంశాలపై ఎల్ డి ఎం అవగాహన కల్పించారు. ప్రైవేట్ వడ్డీదారుల వద్దకు వెళ్లకుండా బ్యాంకుల నుండి రుణాలు పొందాలని ఆయన కోరారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం తాంసి పిహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ - జూనియర్ అసిస్టెంట్ గైర్హాజరు పై క్రమశిక్షణా చర్యలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా తాంసిలో డిప్యూట్ చేయబడ్డ ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎన్.తేజ ఈ నెల 4, 5 తేదీలలో విధులకు ముందస్తు సమాచారం లేకుండా, సంబంధిత వైద్య అధికారి అనుమతి పొందకుండానే గైర్హాజరైనట్లు గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో విధుల్లో నిర్లక్ష్యం , అనధికారిక గైర్హాజరు కారణంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆయనపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎన్. తేజ తన గౌర్హాజరుకు సంబంధించి కారణాలు వివరిస్తూ ఒక లిఖితపూర్వక వివరణను నిర్ణీత సమయములోపు సమర్పించాలని, వివరణ సమర్పించడం లో విఫలమైతే, తదుపరి ఎటువంటి నోటీసు లేకుండానే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్యాధికారి స్పష్టం చేశారు.

## ఎరువుల సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ



ఉప్పునుంతల :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మామిళ్ళపల్లిలోని శ్రీ తిరుమల ట్రేడర్స్, ఉప్పునుంతలలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం మండలంలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు ఉన్నాయా అనే దానిపై సమీక్ష చేయడం. ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలు, అమ్మకాల రికార్డులు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అచ్చంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఆయా షాపుల ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.


# పేదల భూములపై పెద్దల కన్ను




మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 5. మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన భూములు పేదల చేతిలోనుండి పెద్దల చేతిలోకి వెళ్ళిపోతున్నాయి అని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి ఒకప్పుడు ప్రభుత్వం పేదలకు జీవనాధారం కొరకు ఇచ్చిన భూములను నయానో , బయానో ఇచ్చి లాక్కుంటున్నారు. అవసరాలకు అధిక వడ్డీకి అప్పులు ఇచ్చి తీర్చలేని స్థితిలో భూములు బలవంతంగా రాసుకుని సంతకాలు చేయించుకుంటున్నారు అనేది లేకపోలేదు, ఏమైనా అడిగితే కులాల మధ్య వర్గపోరుకు తెర తీస్తున్నారు. బడా బాబులకు బయపడి ఏమి చేయాలో తెలియక కక్కలేక మింగలేక నలిగిపోతున్నారు అని నలుగురు మాట్లాడుకుంటున్నారు,భూమి లేని అర్హులైన నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ఎవరు అమ్మకూడదు, కొనకూడదు ఇది చట్టరీత్యా నేరమే. పేదల భూములు పేదల చేతుల్లోనే ఉండాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. కొందరైతే మాకు పట్టా కాక పోయినా పర్లేదు మేము కొంటాం అంటూనే ,ఇది పట్టా కాదు కాబట్టి తక్కువ ధర అయితేనే కొంటాం అని నలుగురు గూడి ధర నిర్ణయించడం ,తర్వాత పేదోడి నోట్లో మట్టి కొట్టడం అంతర్గతంగా జరుగుతుంది అని వినికిడి.ఇలా ఒక మొగిలిపేట గ్రామమే కాదు మల్లాపూర్ మండల అన్ని గ్రామాల్లో జరుగుతుంది అనే అనుమానం లేకపోలేదు అసైన్డ్ భూములను ముఖ్యంగా పేదలకు కేటాయించిన భూములను కొనకూడదు,అమ్మకూడదు,బదిలీ చేయకూడదు ఒకవేళ అలా చేసిన వారికి అసైన్డ్ ల్యాండ్ యాక్ట్ ప్రకారం శిక్ష విధించడమే కాకుండా ,ఆ యొక్క భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవడం జరుగుతుంది. అసలు ఇవన్నీ ప్రభుత్వానికి,అధికారులకు తెలియకుండానే జరుగుతున్నాయా? తెలిసిన అలసత్వం ప్రదర్శిస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను బడా బాబుల చేతుల్లో కి వెళ్లకుండా చూడాలని, వెంటనే సర్వే చేపించి పేదలకు చెందేలా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రాజకీయాలకతీతంగా రైతులంతా సంఘటితంగా ఉండాలి

### 5 కోట్ల 80 లక్షల రూపాయల నిధులతో బ్రహ్మన్‌గావ్ లిఫ్ట్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే







ఎమ్మెల్యేను సన్మానించిన రైతులు బిజెపి నాయకులు

బ్రహ్మంగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ మండలం బ్రహ్మంగావ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రైతులంతా సంఘటితంగా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్లను కాపాడుకొని రెండు పంటలు పండించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం ఐదు కోట్ల 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బ్రహ్మన్ గావ్ లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తుల పనులను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన లిఫ్ట్ 10 సంవత్సరాలుగా పాలకుల నిర్లక్ష్యం మూలంగా సాగునీరు అందించలేదని ఈ పనులు పూర్తయితే 6000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. లీకేజీల మరమ్మతులను సైతం ఈ నిధులతో చేపడతామన్నారు. లిఫ్ట్ ద్వారా బ్రహ్మన్ గావ్, కిర్గుల్ (కె ), కిర్గుల్, కిర్గుల్ (బి ) గన్నోరా, తదితరగ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తలాపునే గోదావరి ఉన్న వనరులను వినియోగించుకోలేకపోతున్నామని, ఇకనైనా సాగునీరు అందించాలన్నదే తన సంకల్పం అన్నారు. అందులో భాగంగానే గతంలో బాసర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కేవలం 250 ఎకరాలకు సాగునీరు అందితే, ప్రస్తుతం మోటర్లు రిపేర్ చేయించడంతో 1700 ఎకరాల్లో గత సంవత్సరం రైతులు శనగ మొక్కజొన్న పంటలు వేసుకున్నారన్నారు. బాసర లిఫ్టిరిగేషన్ కు కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. రాజురా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తాను ఎమ్మెల్యే అయ్యాక సక్రమంగా సాగునీటిని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 20 సంవత్సరాలుగా మన్మద్ లిఫ్ట్ ఇరిగేషన్ పెండింగ్లో ఉన్నదని, ప్రస్తుతం కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని, లిఫ్ట్ పనులు పూర్తయితే ఏడు చెరువులు నింపి రైతుల పొలాలకు సాగునీరు అందించనున్నట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 28 ప్యాకేజ్ పూర్తి కావాలని సంకల్పించారని, 250 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టారని, ప్రస్తుతం పనులు పూర్తి కావడానికి 360 కోట్లు అవసరమన్నారు . ఈ ప్యాకేజీ పూర్తయితే ముధోల్, తానుర్, కుబీర్ మండలాలకు వేలాది ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం సస్య శ్యామలమవుతుందని అన్నారు. రైతాంగానికి సాగునీటిని ఇబ్బందులు కలగకుండా, విద్యుత్ సమస్య తీర్చేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో మూడు విద్యుత్ సబ్స్టేషన్లను మంజూరు చేయించడం జరిగిందని, కౌటా గ్రామంలో సైతం త్వరలో సబ్స్టేషన్ మంజూరు చేయిస్తానని చెప్పారు. వచ్చే డిసెంబర్ చెరువుల మరమ్మత్తులు అన్నింటిని చేపడుతామని, ఇప్పటికే 20 చెరువులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా ముధోల్ నియోజకవర్గానికి అడగ్గానే నిధుల మంజూరు చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్





బి ఆర్ ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాజకీయ వేధింపుల కోసమే కాళేశ్వరం కమిషన్ల పేరిట రిపోర్టులు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పెట్టె ప్రయత్నాలు చేస్తున్నారని, రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన రిపోర్టులు న్యాయస్థానంలో నిలబడవని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారులి. కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇటీవల వస్తున్న ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు ప్రాజెక్టు గురించి మంగళవారం సమగ్ర సమాచారాన్ని అందించిన నేపథ్యంలో కార్యక్రమాన్ని బీ.ఆర్.ఎస్ శ్రేణులు ప్రత్యక్ష మాధ్యమంలో వీక్షించారు. ప్రాజెక్టుపై వస్తున్న ఆరోపణలను మాజీమంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ రావు ప్రసంగాన్ని ఆలకించారు.

.కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పోలవరం ప్రాజెక్ట మూడుసార్లు కూలిపోయిన స్పందించని రాష్ట్రాలు కాళేశ్వరం పేరుతో కేవలం రెండు పిల్లర్లపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు... కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం 60 పేజీలు కాకుండా 650 పేజీలను ఎందుకు చూపించలేకపోతుందని ప్రశ్నించాలి.


# మత్తు పానీయాలకు యువత జీవితం చిత్తు కాకూడదు...

మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం-ఆత్మ హత్యలను అరికడుదాం అనే అంశంపై గ్రామంలో విద్యార్థుల చేత భారీ ర్యాలీ:-.....
సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయు:-సట్ల గంగాధర్....
విశిష్ట అతిథి:-డాక్టర్ సాప పండరి:- “”మత్తుకు యువత చిత్తు కాకూడదు””అనే అంశంపై వ్యాసరచన,
ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు-గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు:...



మత్తు పానీయాలపై విద్యార్థుల చేత గ్రామంలో భారీ ర్యాలీ


: మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో భాగంగా”””సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్”””డాక్టర్ సాప పండరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం



పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 5 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు విద్యార్థులకు “”””మాదకద్రవ్యాలు-వాటి పరిణామాలు”””అంశంపై గ్రామంలోనీ, ప్రధాన కూడలిలలో అవగాహన కల్పించడానికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి, మాట్లాడుతూ ,’’’’’’మత్తు పదార్థాల వల్ల యువత-జీవితం చిత్తు చేసుకోవద్దని”””గంజాయి,గుట్కా, బీడీ సిగరెట్,తంబాకు,కొకైన్ వంటి వ్యసనాలకు లోనట్టయితే, జీవితాలు గుల్లవుతాయని, సంసారం నాశనం అవుతుందని,ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటాయని, శారీరక,మానసిక రోగాలు వచ్చి, కుటుంబ సభ్యులకు తీరని అన్యాయం జరుగుతుందని, తెలియజేయడమే కాకుండా, విద్యార్థులందరూ 24 క్యారెట్స్ బంగారం లాంటి వారని, మీరందరూ అలాగే ఉండిపోకూడదని, నగగా మారితేనే అందమని, అలా నగగా మారాలంటే””అవుసలి కొలిమిలో”””అగ్నికి కాలాలని, కరగాలని,అవుసలి వారి చేతి సుత్తేతో దెబ్బలు తినాలని””అప్పుడే నగగా మారి మనకు అందం ఇస్తుందని,విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలతో కలిగి ఉండాలని, అప్పుడు మీరు కూడా బంగారు నగల మెరుస్తారని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకు వస్తారని తెలియజేశారు. అనవసరంగా చలనచిత్రంలో కదిలే బొమ్మలను చూసి, వారికి ఫ్యాన్స్ కావడం, మన ప్రాణాలను పోగొట్టుకోవడం సరైన పద్ధతి కాదని, చిత్రంలో కనబడే వారు నిజమైన హీరోలు కాదని, అహర్నిశలు నెలల తరబడి కుటుంబాన్ని వదిలేసి ఎక్కడో ఇతర రాష్ట్రాలలో చల్లటి చలిలో, ఎండలో, వర్షంలో కంటికి కొనుక్కు లేకుండా మనల్ని రక్షిస్తున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని, వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, అనేక పండుగల సందర్భంగా ఇలా, పండగ పబ్బాలకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ”””లా అండ్ ఆర్డర్”””శాంతి భద్రతలను అనునిత్యం కాపాడుతున్న పోలీసులు రియల్ హీరోస్ అని, మన కోసం పాఠాలు చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయులు రియల్ హీరోస్ అని తెలియజేశారు. ఈరోజు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో’’’’’’స్వేచ్ఛ వాయువులను పీల్చుకొని”””హాయిగా బ్రతుకుతున్నామని, అనవసరమైన వ్యసనాలకు గురైనట్లయితే, హాస్పిటల్లో మంచానికి పరిమితం కావలసి వస్తుందని, ప్రతి గంటకు వేలకు వేల రూపాయలు చెల్లించవలసి వస్తుందని, తల్లిదండ్రులు ఉన్న భూమిని, ఇల్లును అమ్ముకోవాల్సిన పరిస్థితిని వస్తుందని, ఇటువంటి పరిస్థితులు రాకుండా, జాగ్రత్తగా, క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ”””తల్లిదండ్రి యందు దయలేని పుత్రుండు పుట్టనేమి వాడు గిట్టనేమి-పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా విశ్వదాభిరామ వినురవేమ”””అంటూ తల్లిదండ్రుల గొప్పతనాన్ని పద్యాల రూపంలో చక్కగా వర్ణించారు. ఏమయి అయిషి కొడుకులు ఏమైపోతున్నారు చేతికి వచ్చిన కొడుకులు కొడుకులు-ఏమైపోతున్నారు అనేక చక్కని కవిత్వాన్ని వినిపించి ఔరా! అనిపించుకున్నారు. ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ విద్యార్థులకు మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో చక్కటి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ విద్యా కమిటీ సభ్యుడు నాగేష్ మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ ఉపాధ్యాయ బృందం, అతిథులు, గ్రామస్తులు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ప్రతినిధులను”””శాలువాలతో ఘనంగా సన్మానించారు”””.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాసంస్థలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల హాజరును వందశాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని జెడ్పీ పాఠశాలల్లో బాలశక్తి కార్యక్రమం ప్రారంభించామని, దీనిని విజయవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. వచ్చే వారం నుండి గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే బోర్డు పరీక్షల కోసం ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యంగా అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కటౌట్ చూస్తూ - బ్రేకులు వేస్తూ.

ప్రమాదాల నివారణకు సరికొత్త ఆలోచనతో జిల్లా పోలీస్ యంత్రాంగం.
జాతీయ రహదారి పై హాట్ స్పాట్స్ వద్ద పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ తో కటౌట్ ఏర్పాటు.
గుడిహత్నూర్ మండలం మేకల గండి, నేరేడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద పోలీసు వాహనం మరియు కానిస్టేబుల్ కటౌట్ల ఏర్పాటు.
పోలీసు వాహనాన్ని చూసి బ్రేకులు వేస్తున్న వాహనదారులు.
వేగ నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లాలో రెండు చోట్ల పోలీసు కటౌట్లు ఏర్పాటు.
పోలీసు ఉంటే వాహనానికి బ్రేకులు వేసినట్టే, ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లే
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో జాతీయ రహదారిపై వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి దూర దృష్టి మరియు మేధాశక్తి తో జిల్లాలో నూతనంగా జాతీయ రహదారి – 44 పై ప్రమాదాల నివారణకు అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న హాట్స్పాట్లను గుర్తించి అక్కడ వేగ నియంత్రణ కోసం ప్రత్యేకంగా డయల్ 100 వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ తో కూడిన కటౌట్ లను ఏర్పాటుచేసి ప్రజలు వాహనదారులు వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. జిల్లాలో ప్రమాదాల ద్వారా ప్రాణ నష్టం పూర్తిగా నిర్మూలించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ఆలోచనతో జిల్లాలో గుడిహత్నూర్ మేకల గండి వద్ద మరియు నేరడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద రెండు చోట్ల పోలీసు వాహనం మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్ కనిపించే విధంగా కటౌట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనం పోలీసులు ఉంటేనే వాహనదారులు ప్రజలు సరైన ట్రాఫిక్ నియమ నిబంధనలు వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలిపారు. వాహనదారులకు స్వీయ వేగ నియంత్రణ లేకపోవడం ద్వారా గత రెండు సంవత్సరాలలో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ప్రాణనష్టాన్ని అరికట్టడానికి ప్రత్యేకంగా కటౌట్లను చేయించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు పోలీసులను చూసి బ్రేకులు వేస్తూ వేగ నియంత్రణ చేస్తూ హెల్మెట్ ధరిస్తూ ఉండటం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణకై జిల్లా పోలీసు యంత్రాంగం వినూత్న రీతిలో సేవలందిస్తూ తమదైన శైలిలో జిల్లా ప్రజలకు చేరువవుతున్నదని తెలిపారు.

# తప్పిన పెను ప్రమాదం.....

కుబీర్ గ్రామంలో 11 కెవి విద్యుత్ తీగల ప్రమాదంలో గ్రామపంచాయతీ కార్మికుడు
తీవ్రగాయాలతో వైద్యం పొందుతున్న అంబాదాస్
విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి కావాల్సిందేనా


స్థానికులు పారిశుద్ధ్య కార్మికుడు అంబదాసును రొమ్ముపై, కాళ్ల చేతులపై నిమురుతు


... POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
...Office:H.No:2-5-31/2,Corporate Office,Vidyut Bhavan, Nakkalgutta,
...Warangal-506001,TELANGANA,INDIA. CIN:U40109TG2000SGC034119
PAN No: AABCN2875L. GSTIN: 36AABCN2875L3Z1.

...mate of Expenses - Advisory Memo

TS NPDCL/EEAM ...

Date : 05/08/2021

To
SUBHASH
6-107/1,KUMMARGALLY
NIRMAL
36 - 504103
GSTIN : NO-GST

D-1811-14-02-01-05-002

Dear Sir/Madam

[illegible]

... payment details through email : deopbhs@tsnpdcl.in

IFSC code: SBIN0020123

Authorised Signature

లెవెన్ కె.వి విద్యుత్తు తీగలను తొలగించడానికి విద్యుత్ శాఖకు డిడి చెల్లించిన బాధితులు




విద్యుత్తు షాక్కు గురైన అంబదాస్ కాళ్లకు గాయాలైన దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 5 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని న్యూ అబాది కాలనీలో గత 20 సంవత్సరాలుగా ప్రమాద భరితంగా ఉన్న 11 కెవి విద్యుత్ తీగల వల్ల 40 కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయము అందరికీ తెలిసింది. ఈ విషయంపై బాధితులు గ్రామానికి చెందిన డాక్టర్ సాప పండరి, దృష్టికి తీసుకురావడంతో వెంటనే వరంగల్ సిఎండి ని కూడా కలవడం జరిగింది వాటిని తొలగించడానికి అయ్యే ఖర్చు మూడు లక్షల రూపాయలను కూడా చెల్లించడం జరిగింది. కానీ 11 కెవి విద్యుత్ తీగలను మాత్రం తొలగించడం లేదు.

మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామపంచాయతీ కార్మికుడు అంబాదాస్, కాలనీలోని బోరు మోటరు రిపేర్ చేయడానికి వచ్చిన సమయంలో, ఇనుప పైప్ మీదికి అనడంతో విద్యుత్ తీగల కు తగిలి తీవ్ర గాయాల పాలయ్యయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సెక్రటరీ జాదే గౌతమ్,కారోబారి బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చి చూసి, భైంసా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో అంబాదాసు యొక్క చేతులు, కాళ్లు పూర్తిగా కాలిపోయాయి.

ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ప్రథమ చికిత్సలో భాగంగా రొమ్ముపై, కాళ్లకు చేతులకు నిమురుతూ, స్పృహలోకి తీసుకోవచ్చారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకుండా, సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాపోతున్నారు


అమృత్ తెలంగాణ

అమృత్ తెలంగాణ

ఇండ్లపై వేలాడుతున్న లెవన్ కివి విద్యుత్ తీగలను తొలగించండి.

50 కుటుంబాలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్న కుటుంబాలు.... ఈ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా పోరాడుతామని హామీ ఇచ్చిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్..

పేదల ఇళ్లపై నుండి ప్రమాద భరితంగా 11 కె.వి విద్యుత్ తీగలు, భయాందోళనలో బాధితులు

నిర్మల్ జిల్లా కుబీర్ జూన్ 18 అమృత్ తెలంగాణ 11 కెవి విద్యుత్ వైర్లతో ప్రమాదం పొంచి ఉందని తెలంగాణ విద్యుత్ భవన్ వరంగల్లో సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి,ని గత కొన్ని సంవత్సరాల క్రితం కుబేర్ మండల కేంద్రం న్యూ అబాది కాలనీవాసులు, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ సాప పండరి, ఆధ్వర్యంలో వరంగల్ వెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20 సంవత్సరాలుగా న్యూ అబాది కాలనీలో సుమారు 40 కుటుంబాలకు పైగా పేదలు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. 2012 లో 7 ఇండ్లు లెవెన్ కె.వి విద్యుత్ వైర్ల ప్రమాదంతో కాలిపోవడం జరిగిందని ఆసమయంలో ధాన్యం రూపంలో, బంగారం రూపంలో, వస్త్ర రూపంలో ఏమాత్రం మిగలకుండా కాలి బూడిద అయ్యాయని, ప్రతి సంవత్సరం వర్ష కాలం వచ్చింది అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతకవలసి వస్తుందని, పేద కుటుంబాల పైన దయుంచి 11 కేవీ విద్యుత్ తీగలను అక్కడి నుండి తొలగించి వారిని రక్షించాలని కోరగా-సానుకూలంగా స్పందించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, తప్పకుండా ఈ విషయంపై చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు

కుబేర్ నయాబదిలో లెవెన్ కె.వి విద్యుత్ తీగల తో ప్రమాదం పొంచి ఉందని ముందే హెచ్చరించిన అమృత్ తెలంగాణ కథనం

# ఆదివాసీ దినోత్సవని విజయవంతం చేయాలి : ఆదివాసీలు తరలి రావాలి...!!




అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ : ఖానాపూర్:- ఈనెల 9న మండల కేంద్రంలో నిర్వహించనున్న ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆదివాసీలు తరలిరావాలని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ,ఆత్రం భీంరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవానికి 9న ఆదివాసి తెగల ప్రజలు ప్రజాసంఘాలవారు, మేధావులు, విద్యార్థి, మహిళ కార్మిక సంఘాల వారు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రావాలని పిలుపునిచ్చారు. పెంబి మండల్ అధ్యక్షుడు గెడం అశోక్ కొలం సంఘం అధ్యక్షుడు సిడం గంగారాం ఆత్రం భీంరావు పటేల్ కడెం మండల్ అధ్యక్షుడు వెడ్మ పరశురాం కడెం మండల్

ఉప అధ్యక్షుడు మెస్రం బాలాజీ మడవి లింగు మాజీ సర్పంచ్ అడవి సారంగాపూర్ మడవి అంకోస్ రావు పటేల్ ST సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండాలని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశభక్తి ప్రతిఫలించాల్సిందిగా సూచించారు. వేదిక వద్ద త్రాగునీరు, పండ్లు, ఫలహారాలు విద్యార్థులకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ముందుగా పరిశీలించి మైదానం చదును, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ వంటి అంశాల్లో లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య సిబ్బంది, మందులు, అగ్నిమాపక బృందం అందుబాటులో ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి.

## చించోలి (బి) పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ గది, మందుల నిల్వ గది, ఇంజెక్షన్ల గదిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై అధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల వివరాలు, మందుల వినియోగం, నిల్వలు, టీకాలు తదితర వివరాలన్నీ రిజిస్టర్లలో నమోదు చేయాలనీ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో రోగుల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో రోగులకు సేవలు అందించాలనీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రైవేటు స్థాయిలో వైద్యం అందుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు, ఇంజెక్షన్లు, సెలైన్‌లను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సే ఉత్తమమని ప్రజలకు వివరించారు. ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, వైద్యాధికారి సౌమ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం - 296 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం



హాజరైన యువతీ యువకులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని STU భవన్ లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మొత్తం 3,580 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 396 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు అయ్యారు కాగా, 296 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్, జిల్లా ఉపాధికల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఈ జాబ్ మేళా ద్వారా పెద్ద సంఖ్యలో యువతికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. జాబ్ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జ్యోతి ప్రజ్వలన గావించి జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో IT, Non-IT సహా 34 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. SSC నుండి PG వరకు విద్యార్హత కలిగిన అభ్యర్థుల కోసం టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి. కంపెనీలు అభ్యర్థుల తగిన వెరిఫికేషన్ అనంతరం అర్హులను ఎంపిక చేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఇదే తరహాలో మరిన్ని అవకాశాలను జిల్లాలో యువతకు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉపాధికల్పన అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, ఇంటర్మీడియెట్ అధికారి గణేష్, ఉద్యోగాన్వేషక యువత తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేసిన కేసీఆర్

తిమ్మాజిపేట :గోదావరి నది పై అడ్డగోలు గా ప్రాజెక్టులు కట్టి తెలంగాణా కు నీళ్ల రాని పరిస్థితుల్లో కెసీఆర్ ముందు చూపుతో కాళేశ్వరం పూర్తి తెస్తే తెలంగాణా సస్యాశ్యామలం చేశారన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో మంగళవారం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం పై వీడియో ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డిలు వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడారు. కెసిఆర్ ముందు చూపుతో కాళేశ్వరం పూర్తి చేసిన తెలంగాణా సస్యాశ్యామలం అయితే కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనా గాలి మోటార్లు ఎక్కి గాలిముచ్చట్లు చెప్పడానికే సరిపోయింది.సోషల్ మీడియా వేదిక గా చేసుకొని అబద్దపు మాటలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం పాలన పక్కకు పెట్టి రాజకీయ కక్ష్య సాధింపులే లక్ష్యంగా నడుతుంది. పోలవరం 3 సార్లు కూలితే ఒక్కసారి కూడా ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ లేదు కానీ ఇంత పెద్ద కాళేశ్వరంలో ఒక్క మేడి గడ్డ బ్యారేజి లో 2 పిల్లర్లు కుంగితే రిపేర్ చేసే వెసులుబాటు ఉన్న దాన్ని వారి రాజకీయ లబ్ది కోసం స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాద్ధాంతం చేస్తున్నారు రేవంత్ పాలన అంత ఒక టీవీ సీరియల్ లా నడుస్తోంది మొన్నటి వరకు ఫార్ములా 1 కేసు అన్నారు. నిన్న ఫోన్ ట్యాపింగ్ అన్నారు. అందులో ఏం చేయలేకపోయే సరికి నేడు కాళేశ్వరం మీద పడ్డరు. తమ్మిడి హెట్టి నుండి మేడి గడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారు. ఈ పోగ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం కాళేశ్వరం పై ఈ కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను, వాస్తావాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళటమే మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందమైన గులాబీలా మృణాల్ మెరుపులు




గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. కోస్మోపాలిటన్ మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఈ ఫోటోషూట్ ఎంతో బ్యూటీఫుల్ గా ఉంది. పూలతో ముడిపడిన రంగుల దుస్తులు మరింత అందంగా హైలెట్ అయ్యాయి. పింక్, గ్రీన్, క్రీమ్ రంగుల్లో ఉండే డ్రెస్సులతో ఆమె వేసిన పోజులు మనసును తాకేలా ఉన్నాయి. ఈ ఫోటోలు ఆమెలోని ఫెమినిన్ గ్లామర్‌తో పాటు ఇంటెన్సిటీని కూడా చూపిస్తున్నాయి. తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో చాలా దగ్గరైన మృణాల్.. ఆ తర్వాత 'హాయ్ నన్న' లాంటి సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే దక్షిణాది పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. నటనలో ఆమె చూపించిన హావభావాలను ఇప్పటికే అన్ని వర్గాల ఆడియెన్స్ మెచ్చుకుంటారు. అదే అనుభూతిని ఈ ఫోటోల్లో కూడా పలికిస్తోంది. ఇక ఈ ఫోటోషూట్‌కు 'బ్లూమింగ్ ఇన్‌టు ఏ న్యూ సీజన్' అనే క్యాప్షన్ పెట్టిన మృణాల్.. వసంతాన్ని, కొత్త ప్రారంభం అంటూ అందమైన వివరణ ఇచ్చింది. ఫొటోషూట్ కోసం ఆమె ఫ్లవర్ ఆర్ట్‌ని పటిష్టంగా ఉపయోగించిన విధానం, బ్యాక్‌డ్రాప్ డిజైన్ వరకు అన్నీ ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తానికి మృణాల్ ఠాకూర్ తన ఫోటోషూట్‌తో మరోసారి ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. ఇక ఆమె సినిమాల విషయానికి వస్తే.. మంచి విజయాలు వచ్చిన తరువాత కూడా అమ్మడు తొందర పడకుండా నెమ్మదిగా కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్ లాంటి సినిమాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో అడివి శేష్ డెకాయిట్ లో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తోంది.

# బీచ్‌లో అందాల బికినీ శిల్పం



తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. రెండు దశాబ్దాల క్రితం తమిళ్ మూవీ 'మద్రాసి' సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా వేదిక అందం ఏమాత్రం తగ్గలేదు. ఈమధ్య కాలంలో వేదిక సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ మొదటి నుంచి అందంగా, గ్లామర్ గా కనిపిస్తూ వస్తున్న వేదిక ఇప్పుడు కూడా ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపిస్తూ సోషల్ మీడియాలో నెటిజన్స్‌ను కవ్విస్తోంది. తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ బిగ్ ట్విస్ట్! తెలుగులో 2007లో నందమూరి కళ్యాణ్ రామ్‌తో కలిసి 'విజయదశమి' సినిమాతో అడుగు పెట్టిన వేదిక ఆ తర్వాత చాలా తెలుగు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. తెలుగులో ఈమె బాలకృష్ణకు జోడీగా రూలర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగులో ఈమె గత ఏడాది రజాకార్, ఫియర్ సినిమాల్లో నటించి మెప్పించింది. గత ఏడాదిలోనే ఒక తమిళ్ సినిమాను కూడా చేయడం ద్వారా గత ఏడాది బిజీ బిజీగా ఉంది. ఈ ఏడాది రెండు లేదా మూడు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే గన అనే కన్నడ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదే ఏడాదిలో మరో రెండు సినిమాలతో వేదిక ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇప్పటికే చాలా సార్లు బికినీ ఫోటోలను షేర్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు మరోసారి టూ పీస్ బికినీతో బీచ్‌లో ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందాల శిల్పమా అంటూ అంతా ఆశ్చర్య పోయే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్లే వేదిక కి ఇంకా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే స్టార్ హీరోల సినిమాలో నటించకున్నా ఈ స్థాయిలో పాపులారిటీ దక్కించుకుని, ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడం ఈమెకు మాత్రమే చెల్లిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో మోడలింగ్ చేసిన ఈమె ప్రముఖ కంపెనీకి చెందిన యాడ్స్‌లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుని సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. పలు అవార్డులను రివార్డులను, రికార్డ్‌లను సొంతం చేసుకున్న వేదిక ముందు ముందు అయినా తన అందంకు తగ్గ స్థాయిలో ఆఫర్లను సొంతం చేసుకుంటుందేమో చూడాలి

# చక్కనమ్మల స్నేహాం అలా కుదిరింది!

బాలీవుడ్ యువనాయికలు సారా అలీఖాన్- జాన్వీ కపూర్ ల మధ్య స్నేహం అభిమానులకు కొత్తేమీ కాదు. ఈ జోడీ తరచుగా వెకేషన్ స్పాట్స్ నుంచి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. ఇటీవలే ఆ ఇద్దరూ కలిసి కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించినప్పటి ఫోటోలు వైరల్ అయ్యాయి. సారా అలీ ఖాన్ - జాన్వీ కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించిన ఫోటోలను అభిమాన సంఘాలు పోస్ట్ చేయగా వాటిలో ఇద్దరూ శివుడిని ప్రార్థిస్తూ కనిపించారు. అంతకుముందు కూడా వీరిద్దరూ రణవీర్ సింగ్ 'ది బిగ్ పిక్చర్' అనే టీవీ షోలో కనిపించారు. తమ మధ్య స్నేహం గురించి మాట్లాడారు. ఎపిసోడ్ సమయంలో రణవీర్- జాన్వీ -సారాలను వారి స్నేహం (స్నేహితులు) గురించి ఎక్కువగా అడిగాడు. నిజానికి ఆ ఇద్దరికీ కామన్ ఫ్రెండ్స్ ఉన్నారు. కాలక్రమంలో స్నేహం కుదిరింది. జాన్వీ అందించిన వివరాల ప్రకారం.. ఆ ఇద్దరికీ చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. నేను సారాను ఒక అవార్డు ఫంక్షన్ లో మొదటిసారి కలిశాను.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఎర్ర చీర కట్టులో సంయుక్త



రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com